# కొమురం భీం

## ముందు
## తర్వాత
## ఇప్పుడు



డా॥ వి.ఎన్.వి.కె. శాస్త్రి



ప్రజాశక్తి బుక్‌హౌస్

# కొమురం భీమ్ -

## ముందు, తర్వాత, ఇప్పుడు

### ఆదిలాబాద్ జిల్లా ఆదివాసుల పోరాట చరిత్ర


**డా॥ వి.ఎన్.వి.కె.శాస్త్రి**

విశ్రాంత సంచాలకులు

గిరిజన సంస్కృతి పరిశోధన, శిక్షణ సంస్థ, హైదరాబాద్



**ప్రజాశక్తి బుక్‌హౌస్ - తెలంగాణ**

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

108528

ప్రచురణ సంఖ్య : 1346

ప్రథమ ముద్రణ : జనవరి, 2015

వెల : ₹ 40/-

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్ - తెలంగాణ**

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

బ్రాంచీలు

హైదరాబాద్ - చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె.), ఇ.సి.ఐ.ఎల్.

నల్గొండ, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం

విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

website : www.psbh.in

# విషయసూచిక


ముందుమాట ........................................................ 6

ధన్యవాదములు ................................................... 10

రచయిత గురించి ................................................. 11

1. ఉపోద్ఘాతం ........................................................ 13
2. గిరిజన పోరాటాల చరిత్ర ...................................... 14
3. గోండుల పూర్వ వైభవం : స్వతంత్ర ప్రతిపత్తి................. 16
4. 1940 పోరాటానికి దారితీసిన పరిస్థితులు .................... 20
5. కొమురం భీమ్ పోరాటం....................................... 24
6. నిజాం ప్రభుత్వం మేల్కొనింది ................................. 27
7. ఇంద్రవెల్లి పోరాటానికి ముందు................................. 36
8. మళ్ళీ సంస్కరణలు ............................................... 44
9. మళ్ళీ అలసత్వం.................................................. 48
10. ప్రస్తుత పరిస్థితులు ............................................. 53
11. అచేతనావస్థలో ఐదవ షెడ్యూలు ................................ 73
12. కార్యాచరణ ప్రణాళిక ............................................ 76

వివరాలు సేకరించిన గ్రంథాలు, రిపోర్టులు, పరిశోధనా పత్రాలు ......... 78

# ముందుమాట

**గోం**డులు దేశంలోనే ఒక అతిపెద్ద ఆదివాసీ తెగ. వీరు మధ్య భారతంలో గోండ్వానా ప్రాంతంలో నివసిస్తారు. వివిధ రాష్ట్రాలలో రాజ్‌గోండులు, మరియా గోండులు, ధుర్వా గోండులు అనే రకరకాల పేర్లతో వారు పిలవబడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని గోండులు మహారాష్ట్రలోని చంద్రపూర్ రాజధానిగా కలిగిన ఒకప్పటి గోండు రాజ్యంలో భాగంగా ఉండేవారు. ఈ ఆదివాసులు కాలక్రమంలో తమదైన వ్యవస్థలను ఏర్పరుచుకున్నారు. అడవి, వ్యవసాయ భూమి ప్రధాన వనరులుగా ప్రకృతితో మమేకమై స్వతంత్ర జీవనం గడిపే వారు. ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా తమదైన శైలిలో స్వయం పోషకంగా ఉండేవారు. వారు తమ సంస్కృతి పట్ల ఎంతో గర్వపడతారు. మొగలులు వారి ప్రాంతాలను ఆక్రమించేవరకు, వారి స్వయంపాలన కొనసాగింది. ఆ తర్వాత నిజాం పాలన క్రిందకు వారు వచ్చారు. ఆదివాసులపైన, వారి ప్రాంతాలపైన నిజాం ప్రభుత్వం తన పెత్తనాన్ని చెలాయించింది. ఆదివాసులకు పరిచయం లేని రిజర్వు ఫారెస్టులు, భూమి శిస్తు వ్యవస్థలు అమాయక గిరిజనులపై దోపిడీకి శ్రీకారం చుట్టాయి. భూమి, అడవులపై యాజమాన్యం, నిర్వహణ, గిరిజన తెగల నుండి ప్రభుత్వానికి బదిలీ అవడం అనే ఈ తీవ్రమైన మార్పు, గిరిజనులను వారి మాతృభూమిపైనే ఆక్రమణదారులుగా మార్చింది. అంతేకాదు, ఈ ఆదివాసులు తాము పుట్టి పెరిగిన గడ్డపైనే అక్రమంగా నివసిస్తున్నారనే పేరుతో కేసులు కూడ నమోదు చేయబడినాయి. దీనితో పాటు, మైదాన ప్రాంతాల నుండి వడ్డీ వ్యాపారులు రావడం, దిగువ స్థాయి అధికారులు రెవిన్యూ, అటవీ రికార్డులను తారుమారు చేయడం, అటవీ అధికారులు ఈ గిరిజనులపై అక్రమ కేసులు పెట్టడం – ఇవన్నీ అంతిమంగా గిరిజనులు తమ భూమిని, జీవనాధారాన్ని కోల్పోయేలా చేసాయి. వారంతా బికారులుగా తయారయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ గిరిజనులు కొమురం భీం నాయకత్వంలో 1940లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి,

ప్రభుత్వం వారి సమస్యలను పరిశీలించేలా వత్తిడి చేయడం ఆశ్చర్యం కలిగించదు. ప్రొ. హేమండార్ఫ్ గారి సలహాతో, ప్రభుత్వం భూపంపిణీ లాంటి పలు ఉపశమన చర్యలు చేపట్టింది. స్వతంత్ర పూర్వ భారతదేశంలో గిరిజనుల చరిత్ర అంతా తీవ్రమైన దోపిడీ, దానికి వ్యతిరేకంగా వారి పోరాటాలు, తిరుగుబాట్లు, త్యాగాలు, ప్రభుత్వం వారిని శాంతింప చేయడానికి అప్పుడప్పుడు తీసుకునే చర్యలతో కూడి ఉంటుంది. అదే పరిస్థితి ఆదిలాబాదు జిల్లాలోని గోండులపై ఈ పుస్తకంలో కూడ వివరించబడింది.

ఈ ఆదివాసులు గురవుతున్న తీవ్ర అన్యాయాన్ని నిశితంగా గుర్తించిన మన రాజ్యాంగ నిర్మాతలు వారికి ప్రత్యేక హోదా కల్పించారు. వీరి పట్ల రాజ్యానికి కొన్ని బాధ్యతలను నిర్దేశించారు. వరుసగా వచ్చిన ప్రభుత్వాలు గిరిజనులను దోపిడీ నుండి రక్షించడానికి, ఆర్థికంగా, విద్యాపరంగా వారిని అభివృద్ధి చేయడానికి రాజ్యాంగ నిబంధనల ప్రకారం కొన్ని చర్యలు తీసుకున్నాయి. షెడ్యూలు ఏరియాలో భూమిపై గిరిజనుల ప్రయోజనాలను కాపాడేందుకు ఉద్దేశించిన చర్యల్లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ఏరియాలో భూబదిలీ నియంత్రణ చట్టం, 1959 ఒకటి. ఐదవ పంచవర్ష ప్రణాళికలో ఉప ప్రణాళిక విధానాన్ని తీసుకు రావడం, ఐటిడిఏలను ప్రారంభించడం – గిరిజనులు అభివృద్ధి కోసం దేశంలో చేపట్టిన చర్యల్లో ఒక మైలురాయి వంటివి. విద్య, సాగునీటి సదుపాయాలు, వ్యవసాయం, ఉద్యావన పెంపకం, మౌలికసదుపాయాల అభివృద్ధి లాంటి అంశాలలో గిరిజనులు కొన్ని ప్రయోజనాలు పొందారు. అయితే ఆశించిన మేరకు అభివృద్ధి జరగలేదు. గిరిజన ఉపప్రణాళిక ద్వారా అవసరమైనన్ని నిధులు రాకపోవడం, లోపభూయిష్టమైన ప్రణాళిక, మైదాన ప్రాంతాల వారికి, గిరిజన ప్రాంతాలలో వారికి మధ్య వ్యత్యాసాన్ని భర్తీ చేయడం అనే ప్రధాన లక్ష్యసాధనకై గిరిజనుల అవసరాలు, వారి ప్రత్యేక సాంస్కృతిక, మానసిక పరిస్థితిని అర్థం చేసుకోకుండా చేపట్టిన చర్యలు దీనికి కారణం. గిరిజనులకు వారి భూములపై యాజమాన్యహక్కు, అనుభవించే హక్కులను రక్షించేందుకు ఉద్దేశించిన భూబదిలీ నియంత్రణ చట్టం ఏ మాత్రం ప్రభావశీలంగా అమలు చేయబడలేదు. మొత్తం గిరిజన అభివృద్ధి పథకంలో ఇదే అతి బలహీనమైన చర్య. సిబ్బంది నియామకం కూడ సవ్యంగా లేదు. అసంతృప్తిజీవులను, అవినీతిపరులను, అసమర్థులను, వారికి ఒక శిక్షగా గిరిజన ప్రాంతాలకు అధికారులుగా తరచు నియమించేవారు. చాలా సందర్భాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు లాంటి క్షేత్రస్థాయిలో కీలక సిబ్బందిని భర్తీ చేయడం జరిగేది కాదు, ఆ పోస్టులు దీర్ఘకాలం ఖాళీగా పడి వుండేవి. దీనితో క్షేత్రస్థాయిలో ప్రయోజనాల ప్రజా వ్యవస్థ అసమర్థంగా తయారయింది. వ్యవస్థాగత రుణసదుపాయం

అందుబాటులో లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా కొనసాగుతున్నది. దీనివల్ల గిరిజనులు వడ్డీ వ్యాపారులపైనే ఆధారపడవలసి వస్తున్నది. పర్యవసానంగా వారు నిరంతర రుణభారంతో కుంగిపోవడం, చివరకు వారి భూమిని వడ్డీవ్యాపారులు, షావుకార్లు స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నది. కొన్ని ప్రాంతాలలో వ్యవసాయం, ఉద్యావన పెంపకం అభివృద్ధి చెందినప్పటికీ, తగిన మార్కెట్ సదుపాయం అందుబాటులో లేకపోవడంతో ఈ వాణిజ్య పంటల ప్రయోజనాలు గిరిజనులు పొందలేకపోతున్నారు. గత కొన్ని దశాబ్దాలలో గిరిజనుల్లో అక్షరాస్యతా శాతం పెరిగినప్పటికీ అది జాతీయ, రాష్ట్ర స్థాయి సగటు కన్నా చాల తక్కువగా ఉంటున్నది. ఆరోగ్య సూచికల విషయం కూడ అంతే. స్వాతంత్ర్యానంతరం ఈ విషయంలో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ అది ఎంతమాత్రం సంతృప్తికరమైన స్థాయిలో లేదు. విద్యావకాశాలు పెరగడం వల్ల విద్యావంతుల్లోను, అరకొర విద్యావంతులైన గిరిజన యువకుల్లో నిరుద్యోగం పెరిగిపోయింది. గిరిజన ప్రాంతాలలో ఇది పెరుగుతున్న, నూతన సవాలు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో కూడా అదిలాబాదు జిల్లా గిరిజనులు 1981లో ఇంద్రవెల్లి వద్ద తిరుగుబాటు చేశారు. దీని ఫలితంగా  ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి పథకాలను చేపట్టింది. మారిన పరిస్థితుల్లో పంచాయితీ వ్యవస్థ, ప్రత్యేకించి 'పెసా' చట్టం ద్వారా గిరిజన షెడ్యూలు ప్రాంతాలలో స్వయంపాలన ప్రవేశపెట్టబడింది. అయితే దీని ద్వారా గిరిజనులు కోల్పోయిన ఆత్మగౌరవం, కీర్తిప్రతిష్టల పునరుద్ధరణ ఇంకా జరగవలసి ఉంది. గిరిజనుల, సంప్రదాయ అటవీవాసుల ప్రయోజనాలను  గుర్తించి వారికి  హక్కులను కలగచేసే లక్ష్యంతో తీసుకురాబడిన అటవీ హక్కుల చట్టం కొంత మంచి పురోగతి సాధించింది. అయితే దీనిలో కూడ సమస్యలు లేకపోలేదు.

మన రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా గిరిజన ప్రాంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి ఉంది. గిరిజనులకు సాధికారత కల్పించడానికి ఉద్దేశించిన వివిధ అభివృద్ధి పథకాల ప్రణాళిక, రూపకల్పన, అమలు – ఇలా  అన్ని స్థాయిలలో గిరిజనులను భాగస్వాములుగా చేస్తూ వారి అవసరాలను మనం గుర్తించవలసి ఉంది. తద్వారా ఆర్థిక, సామాజిక సాంస్కృతిక రంగాలలో సవాళ్లను ఎదుర్కొనేలా గిరిజనులను సన్నద్ధం చేయాలి. దురదృష్టవశాత్తు గిరిజన ప్రాంతాల జనాభాలో వచ్చిన తీవ్ర మార్పులు, ప్రజా కర్షక రాజకీయాల వల్ల పరిస్థితి క్లిష్టతరం అయింది. గిరిజనుల అవసరాలపై అభివృద్ధి యంత్రాంగం కేంద్రీకరించలేకపోయింది. అందుచేత సరైన అభివృద్ధి వ్యూహానికి గిరిజనుల జీవనాన్ని, వారి సాంస్కృతిక మానసిక స్థితిగతులను అర్థం చేసుకోవడం అత్యంత అవసరం.

డా॥ వివిఎన్‌వికె శాస్త్రి రచించిన 'కొమురం భీం– ముందు, తర్వాత, ఇప్పుడు' అనే పుస్తకం ఎంతో సందర్భోచితమైనది, అత్యంత ప్రయోజనకరమైనది. ఆదిలాబాదు జిల్లా గిరిజన ప్రాంతాలలో గత ఎనిమిది దశాబ్దాలుగా జరిగిన పరిణామాలను సవివరంగా తెలియచేస్తుంది. ఈ ఆదివాసుల ఆకాంక్షలు, పోరాటాలు, త్యాగాలకు ఇది అద్దం పడుతుంది. అలాగే ప్రభుత్వ యంత్రాంగం వారికి అర్థవంతమైన సహాయాన్ని అందించే ప్రయత్నంలో ఎదురయ్యే ఇక్కట్లను కూడ వివరిస్తుంది. ఈ పుస్తకంలో వివరించిన 'మనుగడ కోసం పోరాటం' ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. 1980 దశాబ్ద ఆరంభంలో ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసరుగా పనిచేసిన నాకు గోండుల గురించి వ్యక్తిగతంగా తెలుసు. వారు చాలా నిరాడంబరులు, స్నేహశీలురు, శాంతిప్రియులు. గోండులు తమ గురించి తాము ఎంతగానో గర్వపడతారు, ఆత్మాభిమానం వారికి మెండు. ఈ ప్రాంతంలోను, అలాగే దేశంలోని ఇతర గిరిజన ప్రాంతాలలోనూ గిరిజనులను ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా నిర్వాసితులు చేయడం వారిలో అలజడిని రేకెత్తిస్తున్నది. ఆదిలాబాదు జిల్లా గిరిజన ప్రాంతాలను ఉదాహరణగా తీసుకుని రాసిన ఈ పుస్తకం గిరిజనుల జీవనానికి, దశాబ్దాల తరబడి కొనసాగుతున్న అపరిష్కృత సమస్యలకు అద్దం పడుతుంది. గిరిజన ప్రాంతాల గురించి 46 ఏళ్లుగా పరిశోధన చేస్తున్న వివిఎన్‌వికె శాస్త్రి మరెన్నో ప్రచురణలు తీసుకు వస్తారని ఆశిస్తున్నాము. విధానాల రూపకర్తలకు, అభివృద్ధి పథకాల అమలు అధికారులకు, సామాజిక కార్యకర్తలకు గిరిజనుల జీవన విధానం, వారి సమస్యలలోని సంక్లిష్టతలను అర్థం చేసుకోవడానికి ఈ పుస్తకంలోని అంశాలు ఎంతగానో ఉపయోగపడతాయి. రాజ్యాంగం ఐదు, ఆరు షెడ్యూళ్లలో చెప్పిన విధంగా గిరిజనుల ప్రయోజనాలను రక్షించి, అర్థవంతమైన అభివృద్ధిని సాధించడం ద్వారా శాంతి, సంతోషాలను, సుపరిపాలనను నెలకొల్పడానికి చక్కగా దోహదపడతాయి.

**- ఎంవిపిసి శాస్త్రి, ఐఏఎస్(రిటైర్డ్),**

**విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ,**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.**

**హైదరాబాదు,**

**18-12-2015**

# ధన్యవాదములు

ఈ పుస్తకం రాసేందుకు ప్రేరేపించిన శ్రీ విజయరావు గుడిపూడి, ప్రజాశక్తి బుక్‌హౌస్ తెలంగాణా గారికి ప్రథమంగా ధన్యవాదాలు. పుస్తకానికి సవివరమైన ముందుమాట రాసిన శ్రీ ఎం.వి.పి.సి. శాస్త్రి, ఐ.ఎ.ఎస్. (రిటైర్డ్), విశ్రాంత ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగారికి ప్రత్యేక ధన్యవాదాలు. గత నలభై సంవత్సరాలు పైగా గోండు, ప్రధాన్, కొలాం గిరిజన గ్రామాలలో నివసించినప్పుడు, తిరిగినప్పుడు ఆదరించి, ఎన్నో వివరాలు తెలిపిన గిరిజన మిత్రులకు, గిరిజన సంక్షేమ అధికారులకు మనఃపూర్వక ధన్యవాదాలు.

- డా॥ వి.ఎన్.వి.కె. శాస్త్రి

# రచయిత గురించి

**డా॥** వి.ఎన్.వి.కె. శాస్త్రిగారు గిరిజన సంస్కృతి పరిశోధన, శిక్షణ సంస్థలో 1971 నుండి 2005 వరకు పనిచేసి చివరగా ఆ సంస్థ సంచాలకులుగా పదవీ విరమణ చేశారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు, పదవి విరమణ చేసిన తరువాత కూడా అనేక సందర్భాలలో ఆదిలాబాద్‌జిల్లా గిరిజన ప్రాంతాలలో నివాసం ఉండటం కాని, పర్యటించడం గాని చేసేవారు. ఆదిలాబాద్ జిల్లా గిరిజన ప్రాంతాలలో, ముఖ్యంగా ఉట్నూరు ప్రాంతంలో 1940-1979 మధ్య వచ్చిన మార్పులపై వారు రాసిన పరిశోధన వ్యాసానికి 1980లో ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం వారు పి.హెచ్.డి. పట్టా ప్రధానం చేశారు. 1987-88లో ఉట్నూరు బి.టి.డి.ఎ. అదనపు ప్రాజెక్టు అధికారిగా, అంతకు ముందు ఐ.టి.డి.ఎ. సుదీర్ఘ ప్రణాళిక, కొలాం అభివృద్ధి ప్రణాళిక తయారీలో గిరిజన ప్రాంతాల సమస్యలపై అవగాహన పెంచుకున్నారు. గిరిజనుల సమస్యలపై ఇప్పటికి 5 పుస్తకాలు, 100కు పైగా పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు.

"గిరిజనుల విషయంలో భారత రాజ్యాంగం చెవిటిది... మూగది కూడా. స్వతంత్ర ప్రతిపత్తి అనేది ప్రజా స్వేచ్ఛకు రైలు ఇంజన్ లాంటిది. మరిన్ని మానవ హక్కులు కావాలి. పోలీసు చర్యల ద్వారా శాంతి సాధ్యపడుతుందనే భ్రమలు తగ్గాలి."

- కీ॥శే॥ వి.ఆర్. కృష్ణ అయ్యర్

మాజీ న్యాయమూర్తి, సర్వోత్తమ న్యాయస్థానం

## 1. ఉపోద్ఘాతం

నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి 1940లో ప్రాణాలర్పించిన మహాయోధుడు కొమురం భీమ్. ఒక గిరిజన పోరాట వీరుడు. ఇప్పటి ఆదిలాబాదు జిల్లా ఆసిఫాబాదు ప్రాంత అడవుల్లో జోడెఘాట్ దగ్గర పంద్రెండు గ్రామాల్లో గిరిజనుల రాజ్యాధికారాన్ని నెలకొల్పేందుకు అలుపెరుగని పోరాటం చేసి వీర మరణం పొందాడు. తేదీ 08-11-2014న మొదటిసారిగా తెలంగాణా ప్రభుత్వం అధికారికంగా వీరి వర్ధంతి జోడెఘాట్‌లో జరిపింది. 1983 ముందు నుండి ఉట్నూరు ఐ.టి.డి.ఎ. జోడెఘాట్‌లో ప్రతి సంవత్సరం ఆయనకు నివాళులు అర్పించే కార్యక్రమం ఏర్పాటు చేస్తోంది.

ఏడు దశాబ్దాల క్రితం జల్, జమీన్, జంగిల్ విషయాల గిరిజన స్వపరిపాలన కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తి ఇప్పటికీ ప్రస్తుతమే. ఎందుకంటే ఆ సమస్యలు ఇంకా తీరకపోగా, మరింత జటిలమైనాయి. కొత్త సమస్యలు వచ్చాయి. నూతన ఆర్థిక విధానం, సరళీకరణ విధానం అమలులో ప్రస్తుత ప్రభుత్వం చూపెడుతున్న దుడుకు చర్యల వల్ల గిరిజనుల జీవితాలు మరింత దుర్భరమౌతాయి. అందువల్ల గిరిజనులు తమను తామే కాపాడుకునేందుకు రాజ్యాంగబద్ధంగా నిరంతర పోరాటాలు చేయవలసి వస్తుంది. దీని కోసం చట్టాలు, రాజ్యాంగం, చరిత్రపై అవగాహన ఉండాలి.

ఈ పుస్తకం కొమురం భీమ్ జీవిత చరిత్ర మీద కాదు. ఆయన ఆశయాల సాధనకై తరతరాలుగా జరుగుతున్న ఆదిలాబాద్ జిల్లా ఆదివాసుల పోరాట చరిత్ర ఇది. అందుకే ప్రతి చోట ఆయన ప్రస్తావన వస్తుంది. ఆదిలాబాదు జిల్లా ఆదివాసి గిరిజన పోరాట చరిత్ర, గోండుల సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ, స్వపరిపాలన, నైజాము ప్రభుత్వ చర్యలు, కొమురం భీమ్ పోరాటానికి దారితీసిన పరిస్థితులు, దాని పర్యవసానం, ప్రస్తుత పరిస్థితులు, తదుపరి కార్యక్రమం ఈ పుస్తకంలోని ముఖ్యాంశాలు.

## 2. గిరిజన పోరాటాల చరిత్ర

కీ.శే. వెన్నెలకంటి రాఘవయ్యగారు 1971లో రాసిన 'గిరిజన పోరాటాలు' (ఆదిమ్ జాతిసేవక్ సంఘ్, నెల్లూరు) అనే పుస్తకంలో 1778 నుండి 1971 వరకు జరిగిన పోరాటాల గురించి వివరించారు. అంటే రెండు వందల సంవత్సరాలుగా రెండు వందలకు పైగా గిరిజన పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ భారతదేశం, ఈశాన్య భారతదేశం, అండమాన్, నికోబార్ దీవులు- ఇలాగ అన్ని ప్రాంతాల లోనూ పోరాటాలు జరిగాయి. ఇవి ముఖ్యంగా గిరిజనుల స్వపరిపాలనకు, జీవన విధానాలకు, అస్తిత్వానికి ఆటంకాలు కల్పించిన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగాయి. కొమురం భీమ్ పోరాటం మాత్రం నైజాము ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగింది. అయితే నైజాము విధానాలకు, బ్రిటిష్ విధానాలకు పెద్ద తేడా లేదు. రెండూ సామ్రాజ్యవాద విధానాలే. రెండు ప్రక్కల బ్రిటిష్ అధికారులే. మన ప్రాంతంలోని పోరాటాల వివరాలు ఇలా ఉన్నాయి :

| **క్ర.సం.** | | **ప్రాంతం** | **కాలం / నాయకత్వం**<br>**కారణాలు / పర్యవసానం** |
|---|---|---|---|
| 1. | బోదులూరు, రంప అడవులు | 1879-80 తిమ్మన్నదొర చంద్రయ్య, సాంబయ్య, అంబుల్‌రెడ్డి. | రంప మునసబ్‌దారు గిరిజన ముట్టాలను ఆక్రమించుకోవటం, అక్రమ పన్ను వసూళ్ళు, కొండ గండి దగ్గర ఇద్దరు పోలీసుల తలలను గిరిజనులు నరకటం |

| | | | |
|---|---|---|---|
| 2. | గోలుగొండ, విశాఖ అడవులు | 1879–80 (గిరిజన నాయకుల పేర్లు తెలియదు) | పోడు వ్యవసాయంపై మూడు రెట్లు పన్ను వసూళ్లు, గిరిజనుల పోరాటం |
| 3. | రేకపల్లి, భద్రాచలం అడవులు | 1879–80 (గిరిజన నాయకుల పేర్లు తెలియదు) | పోడు వ్యవసాయంపై మూడు రెట్లు పన్ను వసూలు, గిరిజనుల పోరాటం |
| 4. | కొండరెడ్డి ప్రాంతం, పాపికొండల ఇరువైపులా ఉన్న అడవులు | 1915–16 (గిరిజన నాయకుల పేర్లు తెలియదు) | గిరిజనేతర షావుకార్ల దోపిడీ, వారికి పోలీసుల సహకారం |
| 5. | రంప ఫితూరీలు (విశాఖ ఏజెన్సీలు) | రంప, 1922–24 అల్లూరి సీతారామరాజు, వీరయ్యదొర, గంటం దొర, మల్లు దొర | వెట్టి చాకిరీకి, పోడు వ్యవసాయంపై నిర్బంధానికి వ్యతిరేకంగా చింతపల్లి, కృష్ణదేవిపేట మొదలైన పోలీసు స్టేషన్లు, ఇతర ప్రాంతాలలోనూ 15 దాడులు. |
| 6. | ఆదిలాబాద్ అడవులు జోడెఘాట్ ప్రాంతం | 1935–40 కొమురం భీమ్, అనుచరులు, సలహాదారు రామచంద్రరావు పాయ్‌కోజీ, ఆసిఫాబాదు | రెవెన్యూ, అటవీ అధికారుల ఆగడాలు, భూమి అన్యాక్రాంతం, వ్యాపారుల దోపిడీ, సాయుధ పోరాటం, ఎన్‌కౌంటర్లు. |
| 7. | పార్వతీపురం ఏజెన్సీ | 1964–70 వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, సవరజమ్మడు, ఆరిక సోములు తదితరులు. సలహాదారులు పుచ్చలపల్లి సుందరయ్య, చారుమజుందార్, కానుసన్యాల్ | ఎన్నో సాయుధ పోరాటాలు, ఎన్‌కౌంటర్లు. |
| 8. | గిరిజన పోరాటాలు (ముఖ్యంగా 1981, ఇంద్రవెల్లి పోరాటం) | 1970–2005 గిరిజన వీరులు, సి.పి.ఐ(మా.లె)పార్టీ కార్యకర్తలు. | అటవీ, వ్యవసాయ భూమి హక్కులు- అధునాతన సాయుధ పోరాటం, ఎన్‌కౌంటర్లు. |

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Komuram+Bheem+Mundu+Tarvata+Ippudu](http://kinige.com/book/Komuram+Bheem+Mundu+Tarvata+Ippudu)**

* * *